# ఇరుగు-పొరుగు

- భానుమతీ రామకృష్ణ



మధ్యాహ్నం భోజనాలయ్యాక హాల్లో వచ్చి కూర్చున్నా, రవిశంకర్ సితార్ టేప్‌రికార్డర్ మావారు వింటుంటే-

సడన్‌గా నా స్నేహితురాలు రంగ వచ్చి టాక్సీ దిగింది హడావిడిగా పెట్టేబేడా సామాన్లతో. నాకాశ్చర్య మైంది.

నెల్లూరు నుంచి ట్రాన్స్‌ఫర్ అయి రంగ వాళ్ళు వచ్చి మూడు నెలలు కూడా పూర్తికాలేదు. అప్పుడే రంగ భర్తకి మళ్ళీ ట్రాన్స్‌ఫర్ ఎలా అయిందబ్బా! అనుకుంటూ లేచి వరండాలోకెళ్ళాను రంగ సామాన్లన్నీ దించి లోపల పెట్టమని టాక్సీవాడికి డబ్బిచ్చి నాకెదురొచ్చింది.

"మీ వారేరీ" అన్నాను.

"వారు అద్దెయిల్లు వెదకడానికి వెళ్ళారు ఆఫీసుకి లీవు పెట్టి. చూడవోయ్ నేను సిగ్గువిడిచి అడుగుతున్నాను మాకు వేరే యిల్లు దొరికిందాకా మీ ఇంట్లో ఏ ఒక్క గది ఇచ్చినా మేము యిద్దరమేగనక 'అడ్జస్ట' వుతాం. చివరికి మీ కారుషెడ్డు అయినా సరే అన్నది రంగ బ్రతిమాలుతూ ఆ మాట విన్న నా మనసు చివుక్కుమని "ఛీ ఛీ! మీకు షెడ్డెందుకు మాతోనే వుండండి. అసలు యింతకీ యీ సడన్ చేంజ్ ఎందుకొచ్చింది అన్నాను అయోమయంగా- అసలు విషయం అర్థంగాక అవస్థ పడుతున్న నేను.

"అయ్యో అదొక పెద్ద రామాయణం. పద లోపలికి విదానంగా చెప్తాను" అంటూ నా భుజంమీద చెయ్యివేసి లోపలికి నెట్టుకొచ్చింది. పనివాడు సామాన్లు లోపల మెట్ల గదిలో పెట్టి వెళ్ళాడు. మావారు 'టేప్' వింటం ఆపి రంగను కుశలప్రశ్న లడిగి అసలు విషయం అడక్కుండా ఆడవాళ్ళగోల మనకెందు కన్నట్లు లోపలి గదిలోకెళ్ళారు రెస్టు తీసుకోడానికి."

"ఏమిటా రామాయణం" అన్నాను భోజనాల గదిలో




కళ్ళకుర్చీలో కూలబడ్డ రంగకు మంచినీళ్ళు ఇస్తూ."

"అబ్బ! నేను మావాయి 'ఫెడప్' అయిపోయి డెస్పెరేట్‌గా ఆ ఇల్లు వున్న పళంగా ఖాళీ చేసి పారిపోయొచ్చాం. యిక మావల్ల కాలేదనుకో ఆ బాధ భరించడం."

"అబ్బ! మళ్ళీ నీ గోల నీదీ. ఏంటీ సస్పెన్స్ ఏం బాధ అదీ అంత పారిపోవలసిన ఖర్మేంటీ అనే అడుగుతున్నా. త్వరగా చెప్పవే తల్లీ" అన్నాను రంగ పక్కన కూర్చుంటూ.

"హమ్మయ్య ఇక్కడ ఎంత ప్రశాంతంగా వుంది. ఆ నీకు చెప్పాననుకుంటా ఆ మధ్య మా పక్కింటి వాళ్ల అని రంగ పూర్తిచేయకముందే అర్థం అయింది.

"గొడ్ల గోలేనా! అన్నాను"

"అమ్మో ఆవి గొడ్లు కావు" వాళ్లు మనుషులూకారు. అంత భయంకరమైన పిసినిగొట్టువాళ్ళను. అంత సిగ్గు విడిచిన వాళ్ళను నేను చూళ్ళేదు అన్నది రంగ మొఖం మీద చెమట చెంగుతో తుడుచుకుంటూ. నా కప్పటికి పూర్తిగా అర్థం అయింది రంగ పక్కింటి ఆచార్లగారి గొడ్లగోల భరించలేక పారిపోయి వచ్చిందని.

"ఆ యింట్లో దాదాపు యీ మూడు నెలలు మూడు యుగాలుగా గడిపాం.మా కంటే ముందు ఆ యింట్లో అద్దెకు వున్న వాళ్ళెవళ్ళూ ఒక నెల కంటే ఎక్కువ వుండలేదట. అంత పెద్ద ఇల్లు ఎప్పుడు ఖాళీగా పడివుండడం వల్లే చాలా తక్కువ బాడుక్కి అద్దెకిచ్చారు. మాకా సంగతి తెలీక ఎంత మురిసిపోయామో మా అదృష్టానికి. ఖర్మ! అంటూ నెత్తి కొట్టుకుంది.

"మరీ అంత చవకలో అంత పెద్ద ఇల్లు వచ్చినప్పుడు అద్దెకి యీ కాలంలో వదలొచ్చా."

"అయినా గొడ్లగోలకోసం యిల్లు ఖాళీచేయాల్సినంత వరకూ ఎందుకొచ్చిందంట!" అన్నాను.

"చెప్తా వినేందుకు నీకు తీరికవుందా. భోజనాలయ్యే యనుకుంటాను."

"నీవు భోంచేశావా!" అన్నాను సడన్‌గా గుర్తుకొచ్చి హడావిడిగా వచ్చిందే అని.

"ఆ! ఆయనా నేనూ హోటల్లో నాలుగు మెతుకులు తిని ఆయన ఫ్రెండెవరో వాళ్ళ యింటి ప్రాంతాల్లో యిల్లుంది చూపిస్తానని తీసుకెళ్ళాడు స్కూటర్ మీద. నన్ను టాక్సీ ఎక్కించి.

"ఏం నేరుగా భోజనానికే యిద్దరూ వచ్చివుండచ్చే! హోటలుకెందుకెళ్లారు! అని కోప్పడ్డాను.

"భోజనంమాటకేంగాని అసలు సంగతి చెప్తా విను. ఆ పక్కింటి 'షైలాక్' ఆచార్లగారింటి విషయం ముందే తెలిస్తే మరోకొంప చూసుకుని వుండేవాళ్ళం! వాళ్ళింట్లో ఆరు జర్సీ ఆవులూ ఆరు దూడలూ మొత్తం పన్నెండుగొడ్లు పెరట్లో!

"పాలు వాళ్ళదగ్గరే కొనేదానివా!"

'యిం: నయ్యం పాలుకాదు పంచితంకూడా యివ్వరు'.

"అంత పిసినిగొట్టువాళ్ళా!"

"వరవిక్రయంలో సింగరాజు లింగరాజును వాళ్ళతో పోలిస్తే ధర్మాత్ముడనవచ్చు!"

"ఛా! ఛా! అంత అన్యాయమా!"

"అన్యాయం అంతా యింతాకాదు - ఆ వీధిలో పసిబిడ్డలుగలవాళ్ళు విధిలేక పాలకోసం ప్రతిరోజూ వచ్చి తీసుకెళ్తారు - పాపం వాళ్ళెదుటే ఒక చెంబెడు నీళ్ళలో ఒక గ్లాసు పాలు కలిపి 'లీటరు' నాలుగు రూపాయల లెక్కలో అమ్ముతుంది ఆ యిల్లాలు! మరీ నీళ్ళుగా వున్నాయని ఆ కొనేవాళ్ళు నసిగితే పసిబిడ్డలకు పాలు చిక్కగా యివ్వకూడదు తప్పు! వాతంచేసి బేదులు పట్టుకొంటాయి. నీళ్ళపాలు ఆరోగ్యానికి మంచిది! అని లెక్చెరిచ్చి మరీ పంపుతుంది ఆ మహాలక్ష్మి".

"ఆవిడకి పిల్లలున్నారా?"

"ఆ! ముగ్గురు కొడుకులూ. ఒక కూతురూ! ఆ కూతురుకు పెళ్ళయి పదిహేనేళ్ళయినా పిల్లల్లేరట! ముగ్గురు కొడుకుల్లో రెండోవాడు కొడైకెనాల్లో ఏదో ఉద్యోగం చేస్తున్నాడట. భార్యాబిడ్డలతో అక్కడే వుంటాట్ట.

## ఉద్యమమురిమిందంటే

అలలెత్తిన సాగరమెన్నడు కోరదు విశ్రాంతి
ఉరుకెత్తిన నెత్తురు కెప్పుడు అందదు విభ్రాంతి.
పడగెత్తిన పాలకజాతుల వంచన కెదురొడ్డి
శిరసెత్తిన శక్తులు సాగితె ఆగదు విక్రాంతి.

ఒక ఉప్పెన ఉరికిందంటే తప్పదు ఉత్పాతం.
ఒక ఊపిరి రగిలిందంటే తప్పదు ఉద్ఘాతం.
తన కుత్తుక అడకత్తెరలో తడబడుతూ వున్నా
ఒక ఉద్యమ మురిమిందంటే తప్పదు పోరాటం.

ఏ వేషం పేరిట ఎందుకు వెర్రి వివాదాలు
ఆవేశం పొంగే జాతికి వద్దు తగాదాలు.
దరి కట్టిన చీకటి మూకల కూటమి ఛేదించి
జనకోటికి అందించాలి వినూత్న ప్రభాతాలు.

—డా॥ పి. నారాయణరెడ్డి

మూడవ పిల్లవాడు వీళ్లతోనే వుంటాడు. వాడికొక బిడ్డ। పెద్దవాడిని పెళ్లాం వదిలేసింది।-

"ఏం ఎందుకని"—

"అలా అడుగు చెప్తాను" వాడికి పెళ్లాం అనవసరం అంటా।- వాడిపెళ్లాం స్థానంలో నేనున్నా వదిలేసి వెళ్లిపోయే దాన్ని।- లబూడా వెధవ- నాకు నవ్వొచ్చింది.-

అంత దౌర్భాగ్యుడా। అన్నాను-

"నంబర్ వన్ చచ్చు చవట వెధవ. అసలు వాడు ఆడదానిగా పుట్టాల్సింది।- ప్రొద్దుటేలేచి మొగుడు పెరట్లో బావి దగ్గర కూర్చుని ఆడదానిలా అంట్లు తోముతూ, ఇంటిల్ల పాదిగుడ్డలూ వుతుకుతూ, ఆవులన్నిటి పేడా తీసి పిడకలు కొడుతూ వుంటే వాడితో ఏ పెళ్ళాం కాపరం చేస్తుందీకాలంలో చెప్పు- నిలదీసింది రంగ లేచి కూర్చొని-

"పాపం। అమాయకుడిలా వున్నాడు- అందు కే ఆ యింట్లో అందరి చాకిరీ అతనిచేత చేయిస్తున్నారు లాగుంది। యింతకీ మూడోవాడూ వాడి పెళ్ళాం ఏం చేయరా"-

"వాళ్ళు తెలివైనవాళ్ళె పైగా యీ బండవాడు, వట్టి సంస్కృతమే చదివాడట" మూడోవాడు ఎమ్. ఎ. ప్యాసయి ఉద్యోగం చేస్తున్నాడు, అతని భార్యా చదువుకున్నదే ఏదో టెలిఫోన్ ఆఫీసులో పనిచేస్తోందట।- అప్పుడప్పుడు మూడో వాడిచేతా ఆ తల్లి బట్టలు ఉతికించీ, గొడ్లపాలు పితికించీ పన్లు చేయిస్తుందేది।- వాడూ తణుగ్గా పైపై పన్లు తల్లి కోసం చేసి పోతూంటాడు అట్టే కష్టపడదు.

"మరి వాడి పెళ్ళాం వదిలేయలేదా। యీ పన్లన్నీ చేస్తున్నాడని।-

"ఆ యింటి వరస తెలిసిన ఆ పిల్ల ఏం పట్టించుకున్నట్లు కనిపించకపోగా పైగా ఎవర్నీ లక్ష్యం చేసేట్లు కూడాలేదు." తనగది దాటి బయటికిరాదు. ప్రొద్దుటే ఆఫీసు కెళ్ళి సాయంకాలం వస్తుంది. సెలవుదొరికితే వూళ్లోనే వున్న పుట్టింటికెళ్ళి పోతుంది- బిడ్డను తీసుకుని.-

"భలే కోడలే। యింట్లో ఎవర్తోనూ మాట్లాడదా। అంత గర్వమా?"

"గర్వంకాదూ పాడూ కాదు। ఆ యింటిల్లిపాదికీ చెముడు।"

"తల్లికి కొడుకులకి అందరికీ చెముడా।"

"ఆహా। అందరికీ।- యిప్పుడు పుట్టిన ఆ ఏణ్ణర్థం పిల్లవాడిగ్గూడా। వాడిని ముద్దుగా మనం పలకరిస్తే వినిపించదు। వాడి వీపు మీద తట్టితే మనవైపు చూస్తాడు ఆ పిల్లవాడు. బాలా।"

"శ్రీ రామచంద్రా। అది సరేగాని వాళ్ళ చెవిటి గోలకీ, మీరు యిల్లు ఖాళీ చేయడానికి సంబంధమేమిటంట।"

"అదే అసలు కథ విన్లేదు యింకా నువ్వు। వాళ్ళందరికీ చెవుడు వచ్చింది ఎందుకో తెలుసుకునే మాకు రాకముందే ఆ యిల్లు ఖాళీ చేశాం।"

"వాళ్ళకి చెముడు ఎందుకొచ్చిందట।"

"అలా అడుగు చెప్తా। వాళ్ళ యింట్లో వున్న ఆరు ఆవులూ, ఆరు దూడలూ జర్సీ జాతివి గదా। వాటి అరుపులు ఫ్యాక్టరీ సైరన్ల కూతల్లా భయంకరంగా వుంటాయి. అవన్నీ ఒకేసారి అరవడం మొదలెడతాయి ఒకదాని వెంట ఒకటి। ఆవులూ దూడలూ అన్నీ;— రోజంతా అరుస్తూనే వుంటాయి, వినీ వినీ వాళ్ళకి చెవులు దిబ్బెళ్ళెత్తి చెముడొచ్చి వుంటుంది.

"ఏం వాటికేం జబ్బా।"

"జబ్బా కాదు పాడూ కాదు। వాటికి మేత వేయరు."

"మరి గొడ్లు అరిస్తే మేత వేయాలిగా।"

"మరి వాళ్ళకి చెముడుగా, వినిపించదు। పైగా వాటికి రోజూ మేత కొనరు। పిసినిగొట్టు వాళ్ళన్నానుగా।"

"అయ్యో అయితే ఎట్లా మరి। గొడ్లు అట్లా నోరు తెరిచి అరవడం చూడరా।"

"చూస్తారు। గొడ్లు ఆవలిస్తున్నా యనుకొంటారో ఏమో చెవిటి గోల।"

"నీది మరీ అన్యాయం. మేత వేయకుండా అన్ని గొడ్లని వాళ్ళు ఎలా భరిస్తున్నారు।"

"పక్క యిండ్లలో మా లాంటి వాళ్ళెవ్వొకరు వాటికి మేతకొని వేస్తున్నంతకాలము భరించడానికి కష్టమేముంది।

"మీరు మేత కొంటం ఏమిటి।"

"అదే గద కథలో హైలైటు। మేం ఆ యింట్లో చేరిన కొత్తలో ఆ ఆవుల అరుపులకు చెవులు చిల్లులు పడ్డంత యమబాధ అనుభవించి మా పని వాడిని పంపించి అవి ఎందు కరుస్తున్నాయో కనుక్కొని రమ్మన్నాం. వాడు వాళ్ళ కాంపౌండుకీ, మా కాంపౌండుకీ గోడలేదు గనక ఫెన్సింగ్‌దాటి ఆవుల దగ్గిరికి వెళ్ళాట్ట।- వాడెప్పుడూ దినపత్రిక ఏదో ఒకటి

# తరుముతున్న కాలం

తరుముతున్నది తరతరాలుగా కాలం
దాహంతో, ఆకలితో పరుగెత్తజాలం

దారి పక్కన వట తరుచ్ఛాయలు
తమ వొడిలో పవళించమని పిలుపులు!

అల్లదే! పరుగెడుతున్న చల్లని సెలయేరు
అందిస్తుంది జీవనాధారమైన నీరు

కాలం వెంట పరుగెత్తాలనే తాపత్రయం
కాళ్ళకు రాళ్ళ దెబ్బలు; తనువు రక్తమయం!

అందరూ పరుగెత్తుతున్నారు బ్రహ్మాండాన;
చందమామ, తారకాభామ, ఆదిత్య హయసేన;

రాత్రిని తరిమే పగలు, పగలును తరిమే రాత్రి
రాత్రీ, పగలూ బొంగరంలా తిరుగుతున్న ధాత్రి

ఆగితే పడిపోతుంది భూగోళం
ఆగితే విడిపోతుంది రవి గోళం

పరుగెత్తితే శరీరానికి బలం!
పరుగెత్తితేనే వ్రాయగలదు కలం!!

తరుముతున్న ఈ కాల వ్యాళాన్ని
తప్పించుకుని యే వొడిలోనో గడుపుతా జీవితాన్ని:

అదిగో! ఆ దీపం వెలిగించే అంగన చేలాంచలం
అలసిపోయిన ఈ కవి విశ్రమించే గుడారం!

—డాక్టర్ దాశరథి

చదువుతుంటాడు. వాడి చేతిలో పత్రిక చూసి అమాంతం ఒక ఆవు ఆ పత్రిక లాగేసుకుని నమిలి మింగేసిందట! వాడు యిదేం ఆవురా బాబూ అనుకుంటూంటగానే వెనక నుంచి మరో ఆవు వాడి పంచె లాగేసి తినడం మొదలెట్టిందట!"

అది చూచి వాడికి మతిపోయి తలమీదచుట్టుకున్న గుడ్డ కూడా వాటిమొఖాన పారేసి పరుగు లంకించుకుని మా పెరట్లో కొచ్చిపడ్డాడు ఎలాగో.

నాకు నవ్వాగలేదు. రంగ చెప్పేది వింటుంటే - నేను నవ్వడంచూసి రంగకూడా నవ్వుతూ పూర్తిగా వినండి. అంటూ అమ్మగారూ అమ్మగారూ అంటూ వెనకనించి వాడు అరవడం విని నేనూ, మావారూ వెళ్ళాం ఏమైందోనని! వాడు చాలీచాలని టవలు కట్టుకుని చెట్టువెనక నిలబడి మేం వెళ్ళగానే -

"అమ్మగారూ నా గుడ్డలన్నీ ఆ గొడ్లు ఆకల్తో తినే కాయి- వాటికి వాళ్ళు మేత వెయ్యడంలేదమ్మా! అందుకే అట్టా అరుస్తున్నాయి- మేతేస్తే అట్టాఅరవ్వ మరి! అక్కడ మేతలేదు - అది విని మాకొకవైపు ఆశ్చర్యం మా పనివాడి అవస్థకి మరోవైపు నవ్వూ - ఏంచేయడం! మా వారి పాత పంచా, చొక్కా వాడికిచ్చి తక్షణం వాటికి మేత వేయమని డబ్బిచ్చి గడ్డి కొనుక్కురావడానికి పంపాం - వాడెళ్ళి నాలుగు కట్టలు పట్టుకొచ్చి వెనకనుంచే వెళ్ళి గొడ్లకేశాడు! దాంతో ఒక్కసారి అన్ని గొడ్లూ 'సైలెంట్' అయిపోయాయి! అబ్బ ఆ సమయ్యంలో మాకెంత రిలీఫ్‌గా వుండిందో చెప్పలేను! కాసేపు రేడియో పెట్టుకుని పాటలు విన్నాం!

ఒక గంటసేపు అరవలేదు. మళ్ళీ అరుపులు ప్రారంభం. ఈసారి గొడ్లు రెండింతల 'సౌండ్'తో మా యింటివైపు ఫెన్సింగ్ దగ్గరకొచ్చి మా పనివాడికోసం మరింత గట్టిగా అరవడం మొదలెట్టాయి! వాడేగా మేతవేశాడు!

"శ్రీరామచంద్రా" కడగాబోయేది కాలిమీదికి తెచ్చుకున్నారన్నమాట! మరి ఆ పెద్దపిల్లవాడు రోజంతాఏంచేస్తాడు? వాడు! ఒకసారైనా వాటివిచూసి మేతవేయాలిగా!


"వాడు ప్రొద్దుటే అంట్లూగింట్లూ తోమి గుడ్డలుతికి ఆరేసి ఆవుల పేడతీసి పిడకలు కొట్టి. దేవుడికి ఏదో బెల్లం ముక్క నైవేద్యంబెట్టి చద్దన్నం తిని పదింటికి బయల్దేరి బస్సులో మౌంట్‌రోడ్‌కెళ్తాడు. అక్కడేదో గుడ్డల కొట్లో సేల్స్‌మేన్‌గా పనిచేస్తున్నాట్ట! చదువూ సంధ్యా పెద్దగా రాదు గనక నెలకి మూడొందలు తెస్తాట్ట.- వాడు అక్కడగాక మరొక చోట పార్ట్‌టైంజాబ్ చేసి.మరికొందరికిసంస్కృతం.ప్రయివేట్ పాఠాలు చెప్పి రాత్రి పదిన్నరకి మౌంట్‌రోడ్డునుంచి నడుచుకుంటూ యింటికొస్తాడు- బస్సులోవస్తే డబ్బు ఖర్చవుతుందని!

"ఓరి వాడి ఖాదస్తం కూల! అప్పుడైనా గొడ్లకి మేత వేస్తాడా!-

"ఊ హూ! ఒకపూటే వాటికి ఒకకట్ట మేత ఒక కుండ కుడితి" అంతే!- రాత్రి వాడువచ్చి బావిదగ్గర కాళ్ళు కడుక్కుని వెళ్లి వాళ్ళ పూజగదిలో గంట వాయించి బెల్లం ముక్క నైవేద్యం పెట్టి యింట్లో అందరూ నిద్ర పోతుంటారు గనక వాడికని ఒక గిన్నెలో పెట్టిన కాస్త అన్నం తిని వెళ్లి పడుకుంటాడు పాపం!

ఆ ఆవులు అరిచేది వాడికి వినిపించదు! ఏదైనా దూడా, ఆవు విప్పుకొంటే వాటికి కట్టేసి మళ్ళీ వెళ్ళి బయటవరండాలో పడుకుంటాడు- పెరటివేపు లైటు కూడా వేయరు. కరెంట్ ఖర్చు పైగా పక్కింట్లో మా పెరట్లో లైటువాళ్లకి చాలు,రాత్రి మళ్ళీ రెండు గంటలకు అరుపులు లంకించుకొంటాయి ఆవులన్నీ. మా పని వాడు మా అవస్థ తెలుసుకుని వాటిదగ్గర కెళ్లి కాస్త కాస్త గడ్డి వాటికి చాక్‌లైట్‌లాగా తినిపించి వస్తాడు కాసేపు వూరుకుంటాయి! ఆ సమయంలో మాకు నిద్ర పడుతుంది!-

రాత్రి రెండుగంటలకి మళ్ళీ ఆరంభిస్తాయి- నిద్రపోయి మూడునెలలయింది!- పిచ్చెత్తిపోయింది. చెవుల్లో దూదిపెట్టుకొన్నాం! దిండ్లతో చెవుల్ని మూసుకొన్నాం గట్టిగా!--




"అబ్బబ్బా! చాలా భయంకరంగా వుందే నువుచెప్పేది చూస్తేవాళ్ళు మనుషులేనా" ఎంత చెముడైనా పక్కింటివాళ్ల మేత వేస్తుంటే అలా చూసీచూడకుండా వుంటం అన్యాయం గదూ. అలాంటి వాళ్లు అన్ని గొడ్లు ఎందుకు పెట్టుకోవాలి" మేత పెట్టకుండా అలావాటిని చావచంపక పోతే అమ్మేసేయొచ్చుగా.

"అబ్బే! యీ సలహా మేం చెప్పాం! వెళ్లిన నాలుగు రోజులు ఆ బాధ తట్టుకోలేక నేనూ మావారూ వెళ్లాంవాళ్ళింటికి కాగితంమీద వ్రాసి చూపించాం. అమ్ముతారా! మేంకొంటాం అని!

"ఏమన్నారు!"

"అబ్బే! అవి అమ్మేవికావు" మాయింట్లో పుట్టి పెరిగిన దూడలే అన్నీ. అవే ఆవులైనాయి! అవీ మళ్ళీ దూడలేశాయి! అవే మళ్ళీ ఆవులు అవుతాయి!

అంటూ వాళ్ళ ఆవుల వంశవృక్షం. వాటి పేర్లూ ఆవిడ చెప్పుకొచ్చింది ముద్దుముద్దుగా. పెద్దావు గోధుమగంగు దానిపేరు కనకవల్లి. రెండవది నల్ల పొడలది వేదవల్లి. మూడవదాని పేరు అచ్చుతవల్లి. నాలుగవదాని పేరు పేరిందేవి, అయిదో తెల్లఆవు పేరు అలమేలు, ఆరో ఆవుపేరు అమృతవల్లి అనీ వాటి దూడల పేర్లు కూడా చెప్పుకొచ్చింది. వరదరాజులు, వెంకటేశు, నారాయణ, పద్మ, పంకజ, గోదాదేవి యిత్యాది.

"అబ్బ! వాళ్ళు చెప్పడం సరే నువ్వెంత బాగా గుర్తుపెట్టుకొన్నావు అంటూ" నేను పడి పడి నవ్వుతుంటే మూడేళ్ళ అనుబంధం ఆ గొడ్లతో మరి."

"అది సరే. మీరు వెళ్ళి మాట్లాడరా! అంతా కాగితం మీదనే వ్రాసి చూపించారా మీ అభిప్రాయాలు."

"కాగితం పెన్సిలే శరణ్యం. మేం వెళ్ళి మాట్లాటమా వాళ్ళతో. భలేదానివే. గొంతు చిరిగిపోతుంది. ఒకసారి మర్చిపోయి ఆవిడతో వ్రాయకుండా నోటితో చెప్పాను- కొంత 'యాక్షన్'తో కొంత నోటితో. పాలు బయట అమ్ముతారే మేత బాగా వేయకూడదా గొడ్లకి అని నా నోరు చూపించా. గొడ్ల మేత అనేప్పుడు అది చూసి నే చెప్పింది వినపడని ఆవిడ భోజనాలయ్యాయా అని నేనడిగాననుకుని మా భోజనాలు పదింటికే అయిపోతాయి. పిల్లలు పనికి వెళ్తారుగా భోంచేసి! అంటూ నవ్వుతూ దీర్ఘం తీసింది. నా తల పట్టుక్కూర్చున్నా. తక్షణం మళ్ళీ పేపరూ పెన్నూ చేతిలోకి తీసుకుని ఆ గొడ్లు చచ్చేట్లు అరుస్తున్నాయి. మాకు రాత్రుళ్ళు నిద్రలేదు. పగలు పన్లు చేసుకోడానికి తోచడంలేదు. చాలా 'న్యూసెన్సు'గా వుంది అని రాసి చూపించాను.

దానికి తల్లీ కొడుకులు ఒకళ్ళ ముఖాలు ఒకళ్లు చూసుకుని ఫక్కున నవ్వి గొడ్లకి మేత వెయ్యకపోతే అవి చచ్చిపోయేవిగా. బతికే ఉన్నాయిగా. వాటి కెంత మేత వేయాలో అంతే వేస్తాం. ఎక్కువవేస్తే వాటికి అజీర్ణం చేస్తుంది. తప్పు! వాటికి ఒళ్ళు చెడిపోతుందిఅని మాకు ముద్దు ముద్దుగాచెప్పిందా ముసలావిడ."


నా ఒళ్ళు మండిపోయింది. అజీర్ణంచేసే తిండికూడానా వాటి ముఖానికి.వీళ్ళు పెడుతున్నారు. అనుకుని మళ్ళీ కాగితం మీద వ్రాసి అడిగాను. "రోజుకి ఆ గొడ్లకి ఏం వేస్తారు మేత! అని.

అది చూసి వాళ్ళు మా చాదస్తానికి నవ్వి ఆ గొడ్లు మా బిడ్డల్లాంటివి. మేం వాటికి మేత లోపం చేయం. నెలకి ఒక బస్తా తౌడు తెప్పిస్తాం. రోజుకి ఒక గడ్డికట్ట కొంటాం. అన్ని ఆవులకీ గుప్పెడు గుప్పెడు గడ్డీ చెంబెడు చెంబెడు కుడితీ పెడతాం. అదీ ప్రొద్దుటపూటే. దానికే మాకు నెలకి రెండు వందల రూపాయలౌతుంది తెలుసా! అంది ముసలావిడ గుండెల మీద చేయివేసుకుని భరతనాట్యంతో.

వాళ్ళ సంపాదనంతా గొడ్లకే పెడుతున్నంత గొప్పగా చెప్పింది. ఒక రోజుకే ఒక బస్తా తౌడూ. ఇరవై కట్టల గడ్డి తినే ఖడ్గమృగాల్లాంటి ఆ జెర్సీ ఆవులకి. మాకుమతి పోయింది. ఏం చేయాలో తెలీలేదు మళ్ళీ కాగితం మీద వ్రాశాం.

"చూడండీ! కొద్దిరోజులుగా మీ గొడ్లకు మేమే మేత కొని వేస్తున్నాం అవి అరవకుండా వుంటానికి" మీకు తెలుసా! అని. అది చూసి వాళ్ళు సంబరపడిపోతూ "ఓ! తెలుసు! మీరే కాదు! ఆ యింట్లో యింతకుముందు వుండి వెళ్ళిన వాళ్ళంతా మీ లాగే రోజూ వాళ్ళ పనిమనిషిని పంపించి మేత కొని తెప్పించి వేసేవారు! ఎంత పుణ్యం; నోరు లేని గొడ్లకే అట్లా మేత వేయాలనుకోడ, ఎంత గొప్ప బుద్ధి వున్న వాళ్ళకి కలుగుతుంది! మీ గొప్పబుద్ధికి దేవుడు మీకు మంచి చేస్తాడు మీ పుణ్యం వూరికే పోదు! మీ లాంటి వాళ్ళు మాకు యిరుగూ పొరుగూగా వుండాలి ఎప్పుడూ! యీ పక్కయింట్లో వుండే వాడు ఒకడు దుర్మార్గుడు. మా గొడ్లనీ మమ్మల్నీ తిట్టి పోసేవాడు. మహా దుష్టుడు!

అంతేకాదు మా ఆవులు అరుస్తున్నాయని రాళ్ళు వేసి పెట్టేవాడు!- పనివాళ్ళచేత కొట్టించేవాడు! పాపం నోర్లేని మా ఆవులు ఎంత హింసపడ్డాయో ఆ దుర్మార్గుడీ పక్క యింట్లో వున్నంత కాలం! అబ్బబ్బ! మేం ఆ వైపు తలుపుగానీ కిటికీగానీ తెరిచే వాళ్ళం కాదు!- నోటి కొచ్చినట్లు తిట్టేవాడు.అతని



పెళ్ళాం అంతకంటే రాక్షసి! వెళ్ళిపోయారు।- ఆ యింట్లో యిప్పుడు మనుషులుంటం లేదు! ఏవో మిషన్లూ అవీ పెట్టే గోడౌన్‌గా అద్దెకిచ్చారు ఆ యిల్లుగల వాళ్ళు. ఆ గోడౌన్ వాళ్ళు పాపం ఎప్పుడో నెలకోసారి వచ్చి ఏవో సామాన్లు వదేసి కొన్ని తీసుకొనిపోతుంటారు।-

మీరున్న యింట్లోకి ఎవరొచ్చినా ఏమాట కామాట చెప్పాలి వచ్చిన వాళ్ళంతా మీలాగే మా అవుల్ని ఆప్యాయంగా చూసేవాళ్ళు. ప్రతిరోజూ పనివాడి చేత మేతా గట్రా పంపించే వాళ్ళు. ఇల్లు ఖాళీ చేసి వెళ్ళేంవాకా కాని పాపం ఎన్నడూ ఒక్క గ్లాసు పాలు గూడా అడగలేదు ఎవరూ!

యిప్పుడు మీరొచ్చారు. చల్లటి యిరుగూ పొరుగూ మాకూ మా గొడ్లకూ కూడా!- అంటూ గుక్క తిప్పుకోకుండా మమ్మల్ని మళ్ళీ నోరెత్తనీయకుండా భరతనాట్యం అభినయంతో నా తలకాయంత బెంకాయ తాంబూలం నా చేతులో పెట్టి కుంకుం పెట్టి నా చేతిలో పెట్టిన బెంకాయ బయట అయిదురూపాయలు అమ్ముతుందనీ, అది వాళ్ళ చెట్టు మీదనుంచి తానుగా పండి కింద పడ్డదనీ అదీ శుక్రవారం నాడే పడ్డది గనుక నా బోటి సుమంగళి కివ్వాలని అట్టేపెట్టానని దానికొక కథ చెప్పింది కాసేపు నిలబెట్టి!

వాళ్ళు ప్రతిదీ డబ్బుతోనే మనుషుల జీవితాలు కొలుస్తారని తెలుసుకొన్న మేము మా యింటి ఖర్చులు కాస్తతగ్గించుకొని ఆ గొడ్లకి మేత వేయక తప్పదనే తీర్మానానికి రావాల్సి వచ్చింది. వాళ్ళ మాటల్ని బట్టి ఆ బాధ్యత మీదేనని ఇండైరెక్ట్‌గా చెప్పేశారు।- ఉసూరుమంటూ కాళ్ళీడ్చుకుంటూ బయటికి వచ్చాం ఆ చెవిటి మహాలోకం నుంచి।- అప్పుడే గేటు తీసుకొని లోపలికొస్తున్న వాళ్ళ కోడలు మమ్మల్ని చూసి, నవ్వి! "ఏమిటీ బెంకాయ స్టోరీనా అన్నది! అవునన్నట్టు తలూపాను."

ఆ బెంకాయలు చెట్టున పండినా కోయించరు! వాటంతట అవి రాలి కిందపడితేనే తప్పు! ఒకసారి మా బంధువులాయన వస్తే పాపం పెరట్లో అటూ యిటూ తిరుగుతున్న ఆయన తల మీద పడి ఆయనకు బ్రెయిన్ "ఎఫెక్టు" అయి పిచ్చి పిచ్చిగా మాట్లాడ్డం మొదలెట్టాడు! డాక్టర్లు అతనికి ఎంతో ట్రీట్‌మెంట్ యిచ్చి చూశారు।- కాని లాభం లేకపోయింది! అంత ఎత్తు నుంచి అంత పెద్ద బెంకాయ తల మీద పట్టంతో ఆయన మళ్ళీ మామూలు మనిషి కాలేదు! ఎప్పుడూ ఆయన్లో ఆయన మాట్లాడుకుంటాడు నవ్వుకొంటుంటాడు. ఆయన అసలు బతికిందే గొప్పన్నాడు డాక్టరు! అందుకే నేను పెరటి వేపు పోను! మా నాన్నా అమ్మా వాళ్ళు వచ్చినా పెరట్లోకి వెళ్ళరు! ఎటుచూసినా బెంకాయ చెట్లేం చేశారుగా!- ఆ యింతకీ మీరు వచ్చింది మా గొడ్ల గోలకేగా" అన్నది నవ్వుతూ."

నాకాశ్చర్యమైంది ఆ పిల్ల చురుకుదనానికి।- ఎలా కనిపెటిందబ్బా!

"నాకు తెలుసండీ" యిదేం కొత్తకాదు నాకు! మా గొడ్ల అరుపుల బాధ వాటికి మేత వేసే బాధా భరించలేక ఆ యిల్లు కట్టుకొన్నవాళ్ళే సంవత్సరం తిరక్కముందే ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వెళ్ళిపోయారు- ఆ యిల్లు అద్దెకిచ్చి యిప్పటికి అరడజను మంది అద్దెకుండే వాళ్ళొచ్చి ఆర్నెలు తిరక్కముందే వెళ్ళిపోయారు।- మావాళ్ళనెవరు మార్చలేరు।- వీళ్ళు మేత పెట్టరు! ఆ గొడ్లని అమ్మరు।- మా అమ్మానాన్నా కూడా ఎంతో ప్రయత్నించి లాభంలేదని వదిలేశారు।- వీళ్ళందరికీ చెముడు రావడానికి కారణం ఆ గొడ్ల అరుపులే।--- యింతకు ముందున్న వాళ్ళందరూ మీలాగా బాధపడి వెళ్ళిన వాళ్ళం వాళ్ళందరికీ మా అమ్మానాన్నాచేతనే మంచి బాడుగయిల్లు చూపించిపంపించాను।-. మీకూ ఆ 'హెల్ప్' నేనూచేస్తాను।- మీరు వీళ్ళతో మాట్లాడి ఏం ప్రయోజనం లేదు।- నేను మాపిల్లవాడిని డాక్టర్‌కి చూపిస్తే వాడికిచెముడుందన్నాడు అది పోగొట్టే ప్రయత్నంలో వున్నాను.కొద్ది రోజుల్లో నేనూ మా వారు మా బిడ్డతో వేరేకాపరం పెట్టబోతున్నాం. గృహ ప్రవేశానికి తప్పక రండి! యీలోగా మీకు యిల్లుచూసే ప్రయత్నం చేస్తాను అంటూ,

ఆ అమ్మాయి చెవులోంచి ఏదో తీసింది 'హియిరింగ్ ఎయిడ్!' తెల్లబోయి చూస్తున్న నన్ను చూసి ఆ అమ్మాయి నవ్వి 'నాకూ చెముడేనండీ' అన్నది విరక్తిగా!

నా గుండెల్లోరైళ్ళు పరుగెత్తడం మొదలెట్టాయి. తక్షణం యింటికి పరుగెత్తి మావారూ నేనూ పెట్టేబేడా తీసుకుని ఆ యిల్లు వదిలి బయటపడ్డాం. ఇదీ జరిగింది అని రంగ ముగించేసరికి వాళ్లాయన "గుడ్ న్యూస్ రంగా" మంచి ఇల్లు కుదిరింది అంటూ వచ్చాడు!